# కొడంగల్ అప్పుడెట్లుండె..ఇప్పుడెట్లయింది

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కొడంగల్, నవంబరు 17: కాంగ్రెస్‌కు ఓటేస్తే.. సంక్షేమం, అభివృద్ధి ఆగం కావడం ఖాయమని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018కి ముందు కొడంగల్ ఏవిధంగా ఉండేది..? నేడు ఏవిధంగా మారిందో ప్రజలే గుర్తించాలన్నారు. కొడంగల్ మున్సిపాలిటీగా ఏర్పడి రూ.100కోట్లతో అభివృద్ధి పనులు జరిగి నేడు వీధుల్లో పెద్ద సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి ఎన్నో సదుపాయాలు ఏర్పడినట్లు పేర్కొన్నారు. గతంలో రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో గెలిచి హైదరాబాద్‌లో మకాం వేసి ఇక్కడి అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో లేకుండా, కబ్జాలు, సెటిల్‌మెంట్‌లు చేస్తూ కోట్లు గడించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డిని నోటికి వచ్చిందల్లా తిట్టి, వంద మీటర్ల లోతులో పాతిపెడతానని శపథం చేసిన విషయాన్ని కొడంగల్ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. రైతు బంధు పథకం నేడు వ్యవసాయాన్ని పండుగ చేసిందని, ఒక్క కొడంగల్ మున్సిపాలిటీలోనే ఐదేండ్లల్లో 2062 మంది రైతులకు గాను రూ.31కోట్ల 36లక్షలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. ప్రతి నెల కొడంగల్ మున్సిపాలిటీలో రూ.32లక్షలు మంజూరు అవుతున్నట్లు పేర్కొన్నారు. రైతు బీమా పథకం క్రింద 41 మందికి రూ. 2కోట్లు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఇప్పటి వరకు కొడంగల్ మున్సిపాటిలో ఐదువందల మంది వివాహాలకు గాను రూ.4కోట్ల 61లక్షలు అందినట్లు తెలిపారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ పథకం కింద115మందికి గాను రూ.కోటి 63లక్షలు అందించడం జరిగిందన్నారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి అభివృద్ధి, సంక్షేమానికి సహ కరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రానున్నది మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ అల్లీపురం వేంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీవాణి, మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్‌రావు యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌బాబు, నవాజొద్దీన్, డా.కన్నోకి వెంకటేశ్వర్లు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



ప్రచార సభలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి

కులకచర్ల, నవంబర్ 17: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి తీరుతాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని వీరాపూర్, మల్కాపూర్, మక్తవెంకటాపూర్, చాకల్‌పల్లి, బంగ్రంపల్లి, కిష్టంపల్లి, కన్మన్‌కల్వ, కొత్తపల్లి, పుర్సంపల్లి, మరికల్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మాట్లాడుతూ మూడోసారి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవుతారని పరిగి నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. పంచాయతీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామస్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలు అమలుకు సాధ్యం కానివిగా ఉన్నాయన్నారు.

ఆయా గ్రామాలో నిర్వహించిన కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్, మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్, బీఆర్ఎస్ నాయకులు మేగ్యానాయక్, అశోక్, పాల నర్సింహులు, నర్సింహా, చెన్నయ్య, సునంద, మాసయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చాకల్‌పల్లిలో డ్యాన్స్ చేస్తూ స్వాగతం పలుకుతున్న మహిళలు



ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# ప్రచార పర్వం..



మహ్మదాబాద్: నంచర్లలో ప్రచారం చేస్తున్న ప్రతిమారెడ్డి

మహ్మదాబాద్/గండీడ్ నవంబర్ 17: మండల పరిధిలోని నంచర్లలో పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మరోసారి కొప్పుల మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి, పీఏసీఎస్ డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి , అశోక్ గౌడ్, సీనియర్ నాయకురాలు గాయత్రి దేవి, లక్ష్మి, నాయకులు గోపాల్‌రెడ్డి, తిర్మల్‌రెడ్డి, రాజు, సాయిరెడ్డి, పాల్గొన్నారు. అలాగే ఆమె గండీడ్ మండల పరిధిలోని జానంపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆమె ఇంటింటి ప్రచారం చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ మాధవి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు రవికుమార్, గోపాల్, వనజ, సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, లక్ష్మి , రాంచంద్రారెడ్డి ఆయా గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మద్దూర్ (కొత్తపల్లి) నవంబర్17: కొడంగల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి సోదరి నర్మద, అన్న కూతురు అనూషారెడ్డి తో కలిసి ఆయనకు మద్దతుగా మద్దూరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు.



బొంరాస్‌పేట, నవంబర్ 17 : బొంరాస్‌పేట మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఖాజా మైనుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ సుభాష్‌రావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహేందర్, మైనార్టీ నాయకులు వాహబ్, సలాం, ఉప సర్పంచ్ అంజిలయ్య తదితరులు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి నరేందర్‌రెడ్డిని రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని వారు కోరారు. మండలంలోని తుంకిమెట్ల, మెట్లకుంట తదితర గ్రామాల్లో కూడా బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.



దోమ,నవంబర్ 17: మండల పరిధిలోని బొంపల్లి, కొత్తపల్లి, మోత్కూర్, దాదాపూర్ తండా తదితర గ్రామాల్లో కారు గుర్తుకు ఓటు వేసి పరిగి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి ఎంపీటీసీ రాములు, ఉప సర్పంచ్ రఫీక్ పాషా ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సుభాష్‌నాయక్, ఉద్యమకారుడు నర్సింహులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలన్నీ బోగస్



రూప్‌సింగ్‌తండాలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ హరిప్రియ



ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్



చిట్యాల్‌లో ప్రచారం చేస్తున్న మార్కెట్ చైర్మన్ సురేందర్

పరిగి, నవంబర్ 17 ః ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న హామీలన్ని బోగస్ అని పరిగి జడ్పీటీసీ హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ విమర్శించారు. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి తరపున వారు పరిగి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డు, మండలంలోని చిట్యాల్, రూప్‌సింగ్ తాండ, సయ్యద్‌మల్కాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 55 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడు పేదల అభ్యున్నతిని పట్టించుకోలేదన్నారు. వ్యవసాయాన్ని కాంగ్రెస్ ఏనాడు బాగు చేసే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతుబీమా పథకాలతోపాటు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచుతున్నారని, 24 గంటలు ఉచిత నాణ్యమైన కరెంటు సరఫరా చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రకటించిన పథకాలను ప్రజలు నమ్మడం లేదని, ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉమాదేవి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్ నాగేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు గౌస్‌పాష, ఫసియోద్దీన్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.